సీఎంను కలిసిన గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్

షాబాద్, అక్టోబర్ 11: రంగారెడ్డిజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రభుత్వం షాబాద్ మండలానికి చెందిన ఎలుగంటి మధుసూదన్ రెడ్డిని నియమించిన సందర్భంగా శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని మధుసూదన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు చైర్మన్ పదవి అప్పగించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ పోన్న వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

చీరల పంపిణీ

మొయినాబాద్, అక్టోబర్11 : మండల పరిధిలోని సురంగల్ గ్రామానికి చెందిన నాయకుడు గడ్డం వెంకట్‌రెడ్డి, గడ్డం లక్ష్మి దంపతులు మహిళలకు దసరా కానుకగా శుక్రవారం సుమారుగా 350 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, సురేందర్‌రెడ్డి, బేగరి రాజు, విక్రమ్‌రెడ్డి, గౌతంరెడ్డి ఉన్నారు.

లోయపల్లిలో రక్తదాన శిబిరం

మంచాల, అక్టోబర్ 2: మంచాల మండలం లోయపల్లి గ్రామంలో వీఆర్ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన, కంటివైద్య శిబిరాన్ని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి నేరుగా గ్రామానికే వైద్యులు వచ్చి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా ఈ శిబిరంలో 35మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో వీఆర్ఎన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, పీఏసీహెచ్ డైరెక్టర్ వేణుగోపాల్‌రావు, మాజీ సర్పంచ్‌లు, శ్రీనివాస్‌గౌడ్, మోతీరాంనాయక్, మల్లేశ్, గ్రామస్తులు రాజు, వెంకటేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

అప్పులు తీర్చేందుకు దొంగగా అవతారం

పుస్తెలతాడు చోరీచేస్తూ పట్టుబడిన యువకుడు

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రాజు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 11 : ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లతో పాటు పేకాటకు అలవాటు పడి అప్పులు చేసిన ఓ యువకుడు దొంగతనాలకు పాల్పడుతూ.. మాడ్గుల పోలీసులకు అడ్డంగా దొరికాడు. ఇబ్రహీంపట్నం ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ కేవీపీ రాజు, సీఐ జగదీశ్, ఎస్సై నాగరాజులతో కలిసి వివరాలు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ ఈనెల 7న మాడ్గుల పోలీస్‌స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి శివారులోని ఇర్వేన్ వద్ద ఎర్రమట్టికోసం వెళ్లిన వృద్ధురాలి మెడలోనుంచి పుస్తెలతాడు అపహరించుకుపోయాడు. కోళ్లను తరలించే వాహన వ్యక్తి ఈ దొంగతనానికి పాల్పడినట్లు చుట్టుపక్కలవారు ఇచ్చిన సమాచారం మేరకు శుక్రవారం మాడ్గుల సమీపంలో ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆపకుండా వెళ్లిన కోళ్లవ్యాన్‌ను వెంబడించి పట్టుకుని విచారించగా వృద్ధురాలి మెడలో నుంచి పుస్తెల తాడు అపహరించిన విషయాన్ని అంగీకరించినట్లు తెలిపాడు. డిండీ మండలానికి చెందిన నిందితుడు సత్తయ్య గతంలో ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లకు బానిసయ్యాడని, జూదం ఆడి రూ.20లక్షలు బాకీ పడ్డాడని తెలిపారు. బాకీలు తీర్చటం కోసం దొంగతనాలకు అలవాటు పడ్డాడని పేర్కొన్నారు. యువకులు ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, పేకాటకు బానిసలై తమ జీవితాలను వ్యర్థం చేసుకోవద్దని తెలిపారు.

ఆటిజంతో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సాయం

చిన్నారి తండ్రి సురేశ్‌కు నగదును అందజేస్తున్న విజయ్‌కుమార్

కొండాపూర్, అక్టోబర్ 11:ఆటిజం సమస్యతో బాధపడుతున్న చిన్నారి నాగ సహస్రకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ రూ. 20వేల నగదును శుక్రవారం అందజేసింది. లింగంపల్లికి చెందిన నాగ సురేశ్ కూతురు సహస్ర గత రెండేండ్లుగా ఆటిజం సమస్యతో బాధపడుతుందని, ఆమె ఆరోగ్య ఖర్చుల నిమిత్తం తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ వ్యవస్థాపకుడు, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ నగదును తన కార్యాలయంలో చిన్నారి తండ్రి సురేశ్‌కు అందజేశారు. తన కూతురు చికిత్స నిమిత్తం దాతలు సాయం చేయాలని సురేశ్ ఈ సందర్భంగా కోరారు.

భక్తిశ్రద్ధలతో దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు

మహిషాసురమర్ధినిదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

కడ్తాల్, అక్టోబర్ 11: మండలంలో దేవీశరన్నవరాత్రుల మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం తొమ్మిదవ రోజు మండల కేంద్రంతోపాటు, మైసిగండి గ్రామంలోని అమ్మవారు మహిషాసురమర్ధిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో హోమాలు, కుంకుమార్చన, హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్పీ జ్యోతి, ఈవో స్నేహలత, ఆలయ ఫౌండర్ ట్రస్టీ శిరోలీపంతూనాయక్, నిర్వాహకులు భాస్కర్‌నాయక్, అరుణ్‌నాయక్, రాఘవేందర్, ఆలయ అర్చక సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

ఆమనగల్లు మార్కండేయ దేవాలయంలో కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

నందివనపర్తిలో..

యాచారం : మండలంలోని నందివనపర్తి గ్రామంలో కొలువుదీరిన జ్ఞాన సరస్వతి అమ్మవారు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎనిమిదో రోజు మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పురోహితులు రాఘవేంద్రశర్మ శుక్రవారం అభిషేకం, అలంకరణ, అర్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

కుంకుమార్చన

షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్ పట్టణంలోని శివమారుతిగీతా అయ్యప్ప మందిరం, కన్యకాపరమేశ్వరి దేవాలయం, వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్ధినిదేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలతో పాటు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దేవాలయం ఆవరణలో మహిళలు కుంకుమార్చన చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

అమ్మవారికి పూజలు

ఆమనగల్లు : ఆమనగల్లు పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్దిని అవతారంలో, మార్కండేయ దేవాలయంలోనూ మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా ఆలయాల్లో ఉదయం నుంచి కుంకుమార్చన, కలశపూజలు, హోమాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

యాచారం మండలం నందివనపర్తిలో మహిషాసురమర్దిని అలంకరణలో దర్శనమిచ్చిన జ్ఞాన సరస్వతి అమ్మవారు

షాద్‌నగర్‌లోని శివమారుతిగీతా అయ్యప్ప మందిరంలో..

షాద్‌నగర్‌లోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహిషాసురమర్ధినిదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

కడ్తాల్: మైసిగండి ఆలయంలో..

గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు

చేవెళ్లటౌన్, అక్టోబర్ 11 : చేవెళ్లలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అభిషేకం, వేదపారాయణం, అర్చన అనంతరం రాత్రి 7గంటలకు గరుడ వాహనంపైన స్వామి వారిని ఊరేగించినట్లు అర్చకుడు వామనాచార్యులు, కన్నాచార్యులు తెలిపారు.

మహిషాసురవర్ధినిగా అమ్మవారు దర్శనం

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్లల్లోని రచ్చబండ వద్ద ప్రతిష్ఠించిన అమ్మవారికి భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. 8వ రోజు అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శినమిచ్చారు.

అలరించిన దసరా కవితలు, పాటలు

నృత్య కళాకారిణులను సత్కరిస్తున్న వైఎస్ఆర్ మూర్తి తదితరులు

సైదాబాద్, అక్టోబర్ 11: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సైదాబాద్ లక్ష్మినగర్ కాలనీలోని శ్రీవేంకటేశ్వస్వామి ఆలయం, వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా పాటలు, కవితల కార్యక్రమం ప్రేక్షకులను ఎంతోగానో అలరించాయి. ఈ సందర్భంగా సిలికాన్ ఆంధ్ర ప్రొఫెసర్ డాక్టర్ వేలూరి సుమిత్ర మాట్లాడుతూ.. దసరా పాటలు, కవితలు మన పూర్వవైభవాన్ని గుర్తు చేస్తున్నాయన్నారు. చక్కని నృత్య ప్రదర్శన ఇచ్చిన డాక్టర్ మనస్విని, ములుగు వర్ష, కావేరి ప్రేక్షకులను ఆకట్టుకున్న వారికి నాట్య శోభిత బిరుదులతో వైఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ వైఎస్ఆర్‌మూర్తి సత్కరించారు. కార్యక్రమంలో శ్రావ్య మృదుల, అరుణ, రాంకిషన్, అన్నపూర్ణ, మంజుల, రామకృష్ణ, టి.సుబ్బలక్ష్మి, ప్రసాద్, రాణి, శ్రీలక్ష్మి, కాశిబాబు, సుభద్ర, వెంకటేశ్వర్లు తమ కవితలను వినిపించారు.

హోంగార్డు కూతురికి ప్రభుత్వ ఉద్యోగం

మహ్మద్ షబ్బీర్‌ను సన్మానించిన పెద్దొళ్ల దయాకర్ తదితరులు

కుటుంబ సభ్యులతో శ్వేత

చేవెళ్లటౌన్, అక్టోబర్ 11: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో పొట్ట మాణిక్యం గత కొన్ని సంవత్సరాలుగా హోంగార్డుగా పని చేస్తున్నాడు. తన కూతురు శ్వేత ఎమ్మెస్సీ పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఉపాధ్యాయ ఫలితాల్లో తన కూతురు శ్వేతకు ప్రభుత్వ టీచర్ ఉద్యోగం సాధించింది. కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన శ్వేతకు పలువురు అభినందనలు తెలిపారు.

యువకుడికి సన్మానం

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 11 : చేవెళ్ల మండల పరిధిలోని రామన్నగూడ గ్రామానికి చెందిన మహ్మద్ షబ్బీర్ డీఎస్సీలో ప్రతిభ చాటాడు. గత సెప్టెంబర్ నెలలో వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించి ఎస్‌జీటీ(సెకండరీ గ్రేడ్ టీచర్) ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. శుక్రవారం రామన్నగూడ గ్రామానికి చెందిన యువ నాయకుడు పెద్దొళ్ల దయాకర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఉద్యోగం సాధించిన మహ్మద్ షబ్బీర్, వారి తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. పేదరికాన్ని జయిస్తూ తమ గ్రామ యువకుడు ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడం గొప్పవిషయమని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం

మైసిగండి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్న ఏఈ నరేందర్, పాల్గొన్న టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్, అక్టోబర్ 11: గ్రామాల్లో విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ తెలిపారు. మండల పరిధిలోని మైసిగండి గ్రామ పంచాయతీలోని ప్యారడైస్, ఎల్లమ్మ తండా కాలనీలో లో వోల్టేజీ సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ ఈ సమస్యను ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం ఆయా కాలనీల్లో అదనంగా 25 కేవీ కెపాసిటి ఉన్న రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు హీరాసింగ్, జవహర్‌లాల్, కిషన్, తులసీరాం, చందన్, గోపాల్, రాజు, హర్యా నరేశ్, వెంకటయ్య, భాషా పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలి

ఎంపీ మల్లు రవిని కలిసిన టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు

కడ్తాల్, అక్టోబర్ 11: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో ఎంపీని టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిసి, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో జవహర్‌లాల్‌నాయక్, హీరాసింగ్, దశరథ్‌నాయక్, జగన్‌నాయక్, పత్యానాయక్, రమేశ్‌నాయక్ , చందునాయక్ పాల్గొన్నారు.

ఘన సన్మానం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, చిత్రంలో మజీద్ కమిటీ సభ్యులు

షాద్‌నగర్, అక్టోబర్11: అల్లా సూచించిన మార్గంలో ప్రతి ముస్లిం పయనించాలని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన జామే మజీద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్టదైవాన్ని ప్రార్థించాలని సూచించారు. ఇందులో భాగంగానే వై. అంజయ్యయాదవ్‌ను మజీద్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై. రవీందర్‌యాదవ్, గ్రామానికి చెందిన ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి దుస్తుల అందజేత

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 11 : గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలు గొప్పవని గోనె కరుణాకర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధి ముడిమ్యాల్ పంచాయతీ సిబ్బందిని స్థానిక నేత గోనె కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించి, వారికి నూతన దుస్తులు, నగదు అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాన్ని స్వచ్ఛతగా ఉంచడంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల శ్రమ గొప్పదన్నారు. కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు వెంకటేశ్, బి.శివకుమార్, గ్రామ నాయకులు రమేశ్, రాములు పాల్గొన్నారు.

కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు కృషి

కార్మికులకు యూనిఫామ్స్ అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్

కొత్తూరు, అక్టోబర్ 11: మున్సిపల్ కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని ఎనిమిదో వార్డులో మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఆరోగ్యంగా ఉంటేనే కొత్తూరు మున్సిపాలిటీ శుభ్రంగా ఉంటుందని చెప్పారు. కార్మికల పరిక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ఆమె వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ మాదారం నర్సింహాగౌడ్, నాయకులు దేవేందర్‌యాదవ్, శ్రవణ్, రాఘవేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆమనగల్లు, అక్టోబర్ 11: మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన కంబాలపల్లి మిద్దె జంగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వెంకటేశ్ ఆమె మృతిపై ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన అనుచరుడు శేఖర్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.3వేల ఆర్థిక సాయం అందజేశాడు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు, నాయకులు సంజీవ, జంగయ్య, రవి, రాజు, మల్లేశ్, రాజు, పెంటయ్య పాల్గొన్నారు.

సంబురంగా.. బతుకమ్మ పండుగ

పెద్దఅంబర్‌పేటలో..

వాడవాడలా బతుకమ్మ ఉత్సవాలు సంబురంగా సాగాయి. గురువారం రాత్రి మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలకు పేర్చి ఆడారు. అనంతరం స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.

- న్యూస్‌నెట్ వర్క్, నమస్తే తెలంగాణ

చేవెళ్లలో..

కొత్తూరులో జరిగిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళలు